# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 14 జూలై 2023


## బ్రహ్మంగారి హుండీల ఆదాయం రూ.59 లక్షలు

బ్రహ్మంగారి మఠం, జూలై 13

ప్రభాతవార్త :



బ్రహ్మంగారి ఆలయంలో హుండీలోని కానుకలు లెక్కిస్తున్న దృశ్యం

భూత, భవిష్యత్తు, వర్తమాన కాల జ్ఞానాన్ని రచించి జనులను జాగృత పరిచిన కాలజ్ఞాన తత్వవేత్త, జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి భక్తులు కానుకల రూపంలో హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం ఆలయ ప్రాంగణంలో దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో పూర్వపు మఠాధిపతి వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి మొదటి భార్య పెద్ద కుమారుడు వెంకటాద్రి స్వామి, రెండవ భార్య పెద్ద కుమారుడు గోవిందుస్వామి సమక్షంలో లెక్కించగా 59,71,290 రూపాయలు నగదుతో పాటు 140 గ్రాములు బంగారు, 1028 గ్రాములు వెండి భక్తులు సమర్పించినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి నంద్యాల జిల్లా తనిఖీ అధికారి శశి కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మేనేజర్ ఈశ్వరయ్యాచారి, దేవస్థాన సిబ్బంది, భక్తులు, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సిమెంటు రోడ్లు

పీలేరు, జూలై 13

ప్రభాతవార్త:



ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నిధులతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో సిమెంటు రోడ్డును కలికిరి మండలంలోని మూరేవాండ్లపల్లెలో వైసీపీ నాయకుడు రఘు ఆధ్వర్యంలో నిధులు మంజూరైనట్లు మూరేవాండ్లపల్లె మెయిన్ రోడ్డులో దాదాపు కొన్ని సంవత్సరాలుగా అద్వానంగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేయడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైనారిటీ యువ నాయకులు వేంపల్లె బావాజీ, గ్రామ కన్వీనర్ వీరభద్రయ్య పాల్గొన్నారు.

# మనిషి తలరాతను మార్చడం చదువుకే సాధ్యం

### పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - అమ్మఒడి చెక్కు పంపిణీలో ఎంపి మిథున్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి మిథున్ రెడ్డి, సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :

మనిషి తలరాతను మార్చడం చదువుకే సాధ్యమని, పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానం నందు మదనపల్లెకు సంబంధించి అమ్మఒడి మెగా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. పేద పిల్లలు బాగా చదవాలన్న మంచి ఆశయంతో అమ్మఒడి పథకాన్ని శ్రీకారం చుట్టి ఏటా రూ.15వేలు తల్లులు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకోసం ఇంగ్లీష్‌మీడియం తీసుకొచ్చారన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన, విద్యాకానుకల్లో యూనిఫామ్, పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తొందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం విద్యకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. వాలెంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. చివరి అమ్మఒడి కార్యక్రమం ఇదేనన్నారు. జగనన్న సురక్షతో ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థులు బాగా చదివి, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే ప్రభుత్వలక్ష్యం అన్నారు. గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 14ఏళ్ళల్లో చేయని అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ నాలుగేళ్ళల్లో చేసి చూపించారన్నారు. జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందజేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. అనంతరం ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా మెగా చెక్కును అందజేశారు. తొలుత కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, జడ్పి ఛైర్మెన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, పిడిఎండిసి ఛైర్మెన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, ఆర్డీఓ మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, ఎంపిపి రెడ్డప్ప, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మెగాచెక్కును పంపిణీచేస్తున్న దృశ్యం

## విద్య, వైద్యం అందించడంలో శ్రీఎం ఆదర్శనీయం

### కేంద్ర రోడ్డు, రవాణా శాఖామంత్రి నితిన్ గడ్కరి



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి, ఎంపి, మాట్లాడుతున్న నితిన్‌గడ్కరి

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :

నిరుపేద కుటుంబాలకు విద్య, వైద్యం అందించడంలో సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త శ్రీఎం (ముంతాజ్ ఆలీ) ఆదర్శనీయమని కేంద్ర రోడ్డు రవాణాశాఖా మంత్రి నితిన్‌గడ్కరి అన్నారు. గురువారం మదనపల్లెలోని సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన 50పడకల మల్టిస్పెషాలిటి స్వస్థ్య ఆసుపత్రిని శ్రీఎం, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డితో కలసి కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీఎం సేవలను కొనియాడారు. కోవిడ్-19 సమయంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మదనపల్లెలో ఓ మల్టి స్పెషాలిటి ఆసుపత్రిని నిర్మించాలని సంకల్పించారన్నారు. ఈ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుతాయని తెలియజేశారు. 2021లో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవిద్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా తాను ప్రస్తుతం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది మరణిస్తున్నారని ప్రమాదాలు సంబవించినపుడు వారిని తొందరగా ఆసుపత్రిలో చేర్పిస్తే ప్రాణాలను రక్షించుకోవచ్చునన్నారు. మదనపల్లె పరిసర ప్రాంతాల్లో ఏవైనా ప్రమాదాలు జరిగితే స్వస్థ్య ఆసుపత్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మావవతా విలువలు, ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అనే మూడు అంశాలు మన సమాజానికి మూడు మూల స్థంభాలను వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆత్మనిర్బర్ భారత్ అనే నినాదాన్ని ఇచ్చారన్నారు. రోడ్డు నిర్మాణాల్లో ఎన్నో చెట్లు నరికివేయాల్సి వస్తుందని వీటికి ప్రత్యామ్నాయంగా చెట్లును నిర్మిస్తున్నామన్నారు. రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె చుట్టుపక్కల ప్రాంతాలకు శ్రీఎం సేవలు అభినందనీయమన్నారు. కేంద్ర మంత్రి రాజంపేట నియోజకవర్గానికి ఎన్నోసార్లు పిలిచినప్పటికి రాలేకపోయారని స్వస్థ్య ఆసుపత్రి ప్రారంభంరోజైనా ఈరోజు మరువలేనిదన్నారు. నితిన్‌గడ్కరి ఏ రాష్ట్రానికి వివక్షత చూడరని రాష్ట్రాల అభివృద్ధికి ఎన్నో నిధులు ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ స్వస్థ్య ఆసుపత్రి లాంటి సేవాదృకృదంలో మరెన్నో రావాలని ఆకాక్షించారు. తొలుత సత్సంగ్ పౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, జాయింట్ కలెక్టర్, ఆర్టీఓలు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యం చేస్తే సహించం

### అధికారుల పనితీరుపై అసంతృప్తి - విద్యుత్తు అంతరాయం వీలైనంతంగా తగ్గించాలి

### 3 కోట్ల బకాయిలు ఉంటే ఏమి చేస్తున్నారు? - ఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్ కె.సంతోష్‌రావు

రాజంపేట అర్బన్, జులై 13 ప్రభాతవార్త



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్ ఎ.సంతోష్‌రావు, సమావేశంలో పాల్గొన్న డివిజన్‌లోని అధికారులు

విధి నిర్వహణలో నిర్లక్ష్యం నిర్లక్ష్యం, అలసత్వం సహించమని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ కె.సంతోష్‌రావు హెచ్చరించారు. పనితీరును అధికారులు మెరుగుపరుచుకోవాలని హితోపదేశం చేశారు. 3 కోట్ల రూపాయలు బకాయిలు ఉంటే వసూలు చేయకుండా ఏమి చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం రాజంపేట డివిజన్‌లోని విద్యుత్తు అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డివిజన్‌లో పరిస్థితిని సమీక్షించారు. పనితీరును విశ్లేషించారు. పనితీరు బాగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకనైనా సేవల విషయంలో, ప్రగతి విషయంలో పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. డివిజన్‌లో 3 కోట్ల రూపాయలు బకాయిలు పెండింగ్‌లో ఉంటే ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల స్కీం డిబిటి పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ కావాలన్నారు. ప్రభుత్వం రైతులకు ఎంత సబ్సిడీ అందజేస్తుందో తెలిసేలా వారి మొబైల్ నంబర్లు, బ్యాంకు అకౌంట్‌లు లింక్ చేయాలన్నారు. ఐఆర్‌డిఎ మీటర్ల ఏర్పాట్లలో నిర్లక్ష్యం పనికిరాదని హెచ్చరించారు. నూరు శాతం కరెంట్ బిల్లులు ఐఆర్‌డిఎ మీటర్ల స్కానింగ్ కావాలన్నారు. విద్యుత్తు అంతరాయాలు పెరగడంపై అసహనం వ్యక్తం చేశారు. అంతరాయానికి అవకాశం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. వినియోగదారులకు ఉత్తమ సేవలే సంస్థకు ప్రామాణికంగా భావించాలని స్పష్టం చేశారు. రైతులకు వ్యవసాయ కనెక్షన్‌లను దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లోగా అందించాలని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒఎస్‌డి శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా ఎస్ఇ రమణ, రాజంపేట ఇఇ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్‌లోని డిఇఇలు, ఎఇలు, తిరుపతి కార్పొరేట్ కార్యాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

### డిఆర్‌డిఏ పీడీ సత్యనారాయణ

రామాపురం జులై 13, ప్రభాతవార్త



డ్వాక్రా సంఘాలు బ్యాంకు నందు అప్పులు తీసుకొని ఆ డబ్బును వృధా చేయకుండా ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమానికి ఖర్చు పెట్టుకుంటే చాలా మంచిదని అన్నమయ్య జిల్లా డిఆర్డిఏ పిడి సత్యనారాయణ అన్నారు. మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయాన్ని ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 30,416 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని అందులో 2600 సంఘాలు వెనక బడి ఉన్నాయని తెలిపారు. సంఘాలను బట్టి రుణా లు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. లక్ష రూపాయల నుంచి 20 లక్షల వరకు సంఘాలకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. రామాపురం మండ లంలో 737 సంఘాలు ఉన్నాయని ఆసరా కింద సంఘ సభ్యులకు మూడు కంతులు సంఘ సభ్యుల ఖాతాలో జమ చేయడం జరిగిందని నాలుగవ కం తు జనవరిలో వేయడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో హౌసింగ్ ఇల్లు కట్టుకునే దానికి డ్వాక్రా సంఘాలలో ఉన్న 68 వేల మంది సభ్యులకు ఒకరికి రూ 30 నుంచి 35వేల రూపాయలు వరకు రుణాలు ఇవ్వడం జరిగిం దన్నారు. బ్యాంకు నందు అప్పు తీసుకున్న మహిళలు ఆయా సంఘాల సభ్యుల ఖాతాల్లో నెల నెల జమ చేయాలన్నారు. రుణాలు తీసుకున్న ప్రతి సంఘ సభ్యురాలు కంతులు సక్రమంగా కట్టుకోవాలి అన్నారు. జిల్లాలో కురభలకోట మండలంలోని కొన్ని సంఘాలు చింత పండు ప్రాసెసింగ్ మరో కొన్ని సంఘా లు బొమ్మలు తయారు చేసే పరిశ్రమలు ఉన్నాయన్నారు. బ్యాంకు నందు అప్పు తీసుకున్న ప్రతి సంఘాలు బలోపేతానికి ప్రతి మహిళ సభ్యురాలు సక్రమంగా బ్యాంకులో డబ్బులను కట్టాలన్నారు. సంఘాలను అభివృద్ధి ఏ విధంగా చేయాలని దాని పైన ఆ సంఘ సభ్యులు అందరూ దృష్టి పెట్టలన్నా రు. కార్యక్రమంలో ఏపీఎంలు సత్యానందం. దేవసేన. సీసీలు పాల్గొన్నారు.

## 9వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం

### ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

### 9వ వార్డులో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి

బద్వేలు అర్బన్, జూలై 13 ప్రభాతవార్త :



గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే డా॥ సుధ.

మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గురువారం మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిరల్ చెవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు పి.వి.ఎస్.ప్రసాద్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొని వార్డులో ప్రజలకు ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన పథకాలను వివరించారు. గత ప్రభుత్వ పాలన, వైఎస్సార్ సీపీ పాలనలో ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వీధులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. వార్డులో ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వాలంటీరు వ్యవస్థ ద్వారా అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం అని, రాబోవు ఎన్నికల్లో ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బంగారు శీనయ్య, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, డా॥ శీను, గుబ్బా వెంకటేశ్వర్లు, రూరల్ ఏఈ చిన్నయ్య, కాంట్రాక్టర్ సాంబశివా రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మాలే రామ చంద్రా రెడ్డి, హౌసింగ్ ఏఈ రామకృష్ణారావు, సచివాలయ అడ్మిన్ ఎల్.ప్రసాద్, శానిటేషన్ సెక్రటరి మహబూబ్ బాష, వెల్ఫేర్ సెక్రటరీ రామమోహన్ రెడ్డి, ఎడ్యుకేషనల్ సెక్రటరి గౌతం కుమార్ రెడ్డి, ప్లానింగ్ సెక్రటరి సుధాకర్ రెడ్డి, విఆర్వో రామచంద్రుడు, ఏఎన్ఎం సత్యనారాయణమ్మ, మహిళా పోలీసు సుమలత, వాలంటీర్లు ఒలేటి సురేంద్రతో పాటు పలువురు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వానికి మహిళలే శ్రీరామరక్ష

### ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు జులై 13,

ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో నేరుగా మహిళల ఖాతాలలో నగదును జమ చేస్తున్న నేపథ్యంలో జగన్ ప్రభుత్వానికి మహిళలే శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి పేర్కొన్నారు గురువారం స్థానిక 25వ వార్డులో వైసిపి వార్డు ఇన్చార్జి షేక్ నూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభు త్వం, ప్రస్తుత జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో గల వ్యత్యాసాన్ని గుర్తించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ పార దర్శకంగా పేదరికమే అర్హతగా నేరుగా మహిళల ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పేద విద్యార్థులు చదువుకునేందుకు నాడు నేడు మనబడి పథకం ద్వారా 110 కోట్లతోపాఠశాలల రూపురేఖలే మార్చా రన్నారు. 65 నుండి 60 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ల మంజూరు చేశారన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు పూర్తిగా రుణమాఫీ చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు జగన్ ప్రభుత్వం వల్ల ప్రజలకు మేలు జరిగింది అనుకుం టేనే తిరిగి వైసిపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మంచి చేశామని ధైర్యంగా చెప్పగలుగుతున్నామని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. వార్డు వైసీపీ ఇన్చార్జి షేక్ నూరి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్య క్రమం ద్వారా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం గాని సమస్యలను పరిష్కరిస్తూ ప్రభు త్వం నుండి ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా త్వరిత గతిన అందజేయడం సంతోషకరమన్నారు. వార్డులో 330 మంది దరఖాస్తు చేసు కోగా 321 మంజూరు చేసి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశామన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు మేతృత్వంలో వార్డు అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. పేద ప్రజల సంక్షేమం వార్డు అభివృద్ధి చెందాలంటే తిరిగి ఎమ్మెల్యేగా రాచ మల్లు శుభప్రసాద్ రెడ్డిని ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ కమిషనర్ రమణయ్య మున్సి పల్ డి ఈ దస్తగిరి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

ఖాజీపేట జులై 13, ప్రభాతవార్త



ఖాజీపేట మండల పరిధిలోని పలు పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులల్లో మట్టి అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇందులో భాగంగా ఖాజీ పేట మండలం చమ్మళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని చమళ్ళపల్లి చెరువులో మట్టి అక్రమార్కు లు రెచ్చిపోతున్నారు. ప్రకృతి సంపద అయిన చెరువును తవ్వేస్తూ అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని కొల్ల గొడుతున్నారు. గురు వారం నాడు చమళ్ళపల్లే చెరువులో జెసిబిలు ట్రాక్టర్లతో మట్టి అక్రమార్కులు యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తు న్నా పట్టించుకునే నాధుడే లేడు మట్టి అక్రమ రవాణాకు రెవెన్యూ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువుకు కూతవేటు దూరంలో గ్రామ సచివాల యం ఉన్న స్థానిక వీఆర్వో, విఆర్ఓ లు 'మామూలు' గా వదిలేస్తున్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని చమల్లపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు

## వైసీపీ పాలనలో ప్రగతి పథంలో రాష్ట్రం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు,జూలై 13 ప్రభాతవార్తః



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రగతివైపుకు పరుగులు తీస్తుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే పీలేరు మండలం, ఎర్రగుంటపల్లె పంచాయతీలోని ముదుపులవేములవారిపల్లె, దేవాండ్లపల్లె, చక్కెరవాండ్లపల్లె, బసిరెడ్డిగారిపల్లె, బెస్తపల్లె, కురవపల్లె, చేనేతనగర్‌లో పర్యటించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం ద్వారా ప్రజలు పొందిన లబ్ది వివరాలను ఇంటింటికి వెళ్లి తెలియజేశారు. రాష్ట్రంలో సొంత ఇల్లు లేని కుటుంబం ఉండరాదనిభావించి ప్రతి కుటుంబానికి జగనన్నగహాలను మంజూరు చేయడం జరుగుతోందని అన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి ప్రతి గ్రామసచివాలయంలో అభివద్ది పనులు చేపట్టడం జరుగుతోందని చెప్పారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి,ఎంఈఓ లోకేశ్వర్‌రెడ్డి, డి.టి. సుబ్రమణ్యం, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, ఎర్రగుంటపల్లె, గ్రామ పంచాయతీ సర ంచిలు చంద్రారెడ్డి, హబీబ్‌బాసా, ప్రజా ప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

## ట్రిపుల్‌ఐటీ సీట్లు సాధించిన వేంపల్లె పాఠశాలల విద్యార్థులు

వార్త IV వ పేజీలో

## కన్నుల పండువగా సుబ్రమణ్యస్వామి జన్మదినోత్సవ వేడుకలు

– భక్తులతో కిటకిటలాడిన శ్రీరామాపురం మహా పుణ్యక్షేత్రం

కమలాపురం, జులై 13, ప్రభాతవార్త:



వైఎస్ఆర్ జిల్లా కమలాపురం మండ లం శ్రీ రామాపురం మహా పుణ్య క్షేత్రం లో నిత్య కల్యాణ దేవతామూర్తిగా వెలు గొందుతున్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్ర మణ్యేవ్వర స్వామి వారికి ఆయన జన్మ దిన ఆషాడ మాస కృత్తిక నక్షత్రం అడికృత్తిక మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారి జన్మ దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. కమలాపురం మండలం శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో సుబ్రమణ్య స్వామి వారికి శ్రీ వల్లీ దేవసేన సమేతంగా 9 సంవత్సరాలుగా నిత్య కల్యాణ మహో త్సవం సంప్రదాయబద్దంగా వేదయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యేశ్వర స్వామి వారికి శత అష్టోత్తర కలశాభిషేకం, కావడి సేవ, కాల సర్పదోష, నాగదోష రాహుల కేతు దోష నివృత్తి హోమాలతో పాటు రుద్ర హోమం సుబ్రమణ్యస్వామి హోమం నిర్వ హించారు. సాయంత్రం మయూర వాహనంపై మాడవీధుల్లో స్వామి వారి ఊరేగింపు ఉత్సవం జరిగింది. శ్రీ వల్లీ దేవసేన మూలవిరాట్‌లకు మహా మంగళ హారతి కన్నుల పండుగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్యసాయినాథ్‌శర్మ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆలయ వేద పండితులు జగదీష్ శర్మ, ప్రదీప్ శర్మ, మారుతీరామశర్మల ఆధ్వర్యంలో పూజా సేవలు నిర్వహించారు. అడికృత్తిక మహోత్సవంలో భక్తులు విశేషంగా పాల్గొనాలని ఆయన సేవకులు భక్తులు పాల్గొని హరిహరాదులను దర్శించుకున్నారు.

## పత్తూరులో రైతు శిక్షణా కార్యక్రమం

కడప, జులై 13, ప్రభాతవార్త:

ఏరువాక కేంద్రం, ఊటుకూరు, కడప వారు ఖాజీపేట మండలం పత్తూరు గ్రామంలో గురువారం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథి అయిన డా.టి.మురళీకృష్ణ మాట్లాడుతూ వరి పంట విత్తుకొనే విత్తనశుద్ధి తప్పకుండా చేయాల్సిందిగా రైతులకు సూచించారు. దీని ద్వారా పంటను ఆశించి అగ్గితెగులు మొదలకు తెగుళ్లు రాకుండా నివారించ వచ్చునని తెలిపారు. వరి పంటను ఆశించు ఇతర చీడపీడలు వాటి యాజ మాన్యం గురించి తెలిపారు. అనంతరం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.సి. ప్రత్యూష మాట్లాడుతూ వరి పంటలో వాడదగిన కలుపు మందులు ఎరువులు యాజ మాన్యం గురించి తెలిపారు. కార్యక్రమంలో విచ్చేసిన కొరమాండల్ ఇంటర్నేష నల్ కంపెనీ ఆర్గానిక్ హెడ్ కె.శ్రీనివాసరావు సేంద్రియ ఎరువుల వాడకం పెంపొందించాలని తద్వారా నాణ్యమైన పంటను పొందడమే కాక నేల ఆరో గ్యాన్ని సంరక్షించుకోవాలని రైతులకు సూచించారు. సాగుపై రైతులు మొగ్గు చూపా లని మండల వ్యవసాయాధికారి నాగర్చన చిరుధాన్యాల కోరారు. ఈ కార్య క్రమంలో కేవీకే శాస్త్రవేత్త కె.సాయిమహేశ్వరి, కొరమాండల్ కంపెనీ అధికారులు సుబ్బారెడ్డి, సచిన్‌లు పాల్గొన్నారు. కార్యక్రమం చివరిలో రైతులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్

పోరుమామిళ్ళ రూరల్, జూలై 13 ప్రభాతవార్త :



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యమని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పోరు మామిళ్లలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని విద్యావ్యవస్థలో రోజుకో జి.ఓ తీసుకొస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించ కుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి , మాజీ ఎస్.ఎఫ్.ఐ నాయకులు భైరప్రసాద్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుమంత్, సందీప్, అర్జున్, వంశీ, ప్రేమ్, రఫీ వినయ్, విద్యార్థినిలు వైష్ణవి, మానస, షమీన, రమా దేవి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి



లక్కిరెడ్డిపల్లె, జులై 13, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభి వృద్ధి చెందుతుందని రాయచోటి నియో జక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లిలో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్ర బాబునాయుడు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్ కుమార్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఒక్కఛాన్స్ అంటూ చెప్పిన మాటలమాయలో పడి మోసపోయామని ప్రజలు వాపోతున్నారని ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఈ సైకోని తరి మి కొడదామని ప్రజలు ఎదురుచూస్తు న్నారని రాయచోటి తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ కలాడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమా పతిరెడ్డి, రాజంపేట పార్లమెంటు డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, నవాజ్, వాసు, అజంతుల్లా, సర్పంచ్ కేశవయ్య, దిలీప్, రాజు, తుమ్మల గంగ య్య, సత్యరెడ్డి, మోటుపల్లె శేఖర్, నిజాం, శ్రీనివాసులురెడ్డి, రెడ్డప్పరెడ్డి, జిలా నిబాషా, రజాక్, తుమ్మల ఓబులేసు, వేల్పుల చంద్రమోహన్, వేల్పుల శివ ప్రసా ద్, నాగార్జున, బుడ్డారెడ్డి, మోటుపల్లి శివకుమార్ పాల్గొన్నారు.

## గాదెల చెరువుకు రక్షణ కల్పించండి

ఓబులవారిపల్లె, జులై 13, ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండ లం అటవీ శివారు గ్రామ మైన గాదెల చెరువు రక్షణ కల్పించాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు. ప్రధాన కాలువలు పూడి పోవడంతో నీరు చెరువులలో లేకుండా ఉండడం వల్ల భూగర్భ జలాలు అడు గంటి రైతులకు ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. దాదాపుగా చెరువు ఆన కట్టకు పూడికతీత పనులకు కోటి రూపాయలు పైనే ప్రభుత్వం మంజూరు చేసిం దని ఇంత వరకు రాజకీయ నాయకుల ఇబ్బంది ఉంటుందనే ఉద్దేశంతో కొందరు మొహమాటంగా చెరువు కట్ట పనులు చేపట్టలేదనే విమర్శలు ఉన్నాయి. అందు వల్ల సంబంధిత అధికారులు చెరువు కట్ట పనులు చేసే విధంగా అధికా రులు చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు. కనీసం చెరువు మట్టి కూడా పొలా లకు తోలుకునేందుకు ఇబ్బందికరంగా మారిందని, పశువులు మేత మేయ దానికి కూడా చెరువులో స్థలం లేకుండా ఉందని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికా రులు చొరవ చూపి చెరువు తట్టు భూములను చెరువుకు అనుసంధానం చేసి చెరువు కట్ట పనులను చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఐటీఐ కాలేజీకి స్థలం కేటాయించి

### నిర్మాణ పనులు చేపట్టాలి : డీవైఎఫ్ఐ

జమ్మలమడుగు, జులై 13, ప్రభాతవార్త:



మైలవరం మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటీఐ కాలేజీకి స్థలం కేటా యిం పులో అధికారులు నిర్లక్ష్యం వీడి త్వరిత గతిన స్థలం కేటాయించి కాలేజీ నిర్మా ణం చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. గురువారం మైలవరం మండ లం తహసీల్దారు కార్యాలయంలో డీవైఎఫ్ఐ ఆద్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మైలవరం మండలానికి ప్రభుత్వ ఐటీఐ కాలేజీ 2015 లో అప్పటి ప్రభుత్వం కేటాయిం చిందన్నారు. కానీ కాలేజీకి అప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్మాణానికి స్థలం కేటా యించలేదన్నారు. ప్రభుత్వాలు మారినా కాలేజీ నిర్మాణం ఏర్పాటు కాలేదన్నారు. మైలవరం ప్రభు త్వ ఐటీఐ కాలేజీ కూడా జమ్మలమడుగులో ప్రభుత్వ ఐటీఐ కాలేజీలోనే రెండూ నడుస్తున్నాయన్నారు. రెండు ఒకే చోట ఉండడంతో విద్యార్థు లకు సరిపడా రూములు, ప్రాక్టికల్ గదులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే మన ప్రాంతానికి ఉక్కు పరిశ్రమ భవిష్యత్తులో ఏర్పాటైతే ఐటీఐ విద్యా ర్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తక్షణమే కాలేజీకి స్థలం కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మైల వరం మండల నాయకులు శంకర్ పాల్గొన్నారు.

## అభిమానాన్నిచాటుకున్న నల్లారి అభిమానులు

పీలేరు, జూలై 13 ప్రభాతవార్తః



కలికిరి మాజీ మంత్రి, ఎమ్మెల్యే స్వర్గీ య నల్లారి అమరనాథరెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా గురువారం కలికిరి పట్టణం లోని రైతు మార్కెట్‌యార్డు దగ్గర స్వర్గీయ నల్లారి అమరనాథరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. సమాధిని సందర్శించారు. అనంతరం తెదేపా జాతీయ ప్రధాన కార్య దర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు పురం రామమూర్తి, పీలేరు పట్టణ అధ్య క్షులు దళవాయి సురేష్‌కుమార్‌రెడ్డి,(కంచి సూరి) మండల ప్రధాన కార్యదర్శి పసుపు లేటి లక్ష్మీకర, సుబ్బయ్య, ఖాజాపీర్, రాజంపేట పార్లమెంటు బీసీ కార్య వర్గ సభ్యులు గాండ్ల విజయ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, కొత్తపల్లె శ్రీనాథరెడ్డి, షామియానా జయన్న, మురళీమోహన్, మైనారిటీ నాయకులు ఖాదర్, హనీఫ్, చాన్‌బాషా, శేఖరన్న, వెంకటరమణానాయక్ రహంతుల్లా, ఆబీద్ పాల్గొన్నారు.

## నల్లారి అమరనాథరెడ్డి 37వ వర్ధంతి

కేవి.పల్లె, జూలై 13 ప్రభాతవార్తః



మండలంలోని గు ండ్రేవారిపల్లె క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్ర మాజీ మంత్రి నల్లారి అమరనాథరెడ్డి విగ్రహం వద్ద 37వ వర్ధంతి సందర్భంగా తెదేపా నాయ కులు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాల వేసి వివిధ రకాల పూలతో అలంకరించి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షురాలు గీతమ్మ, నాయకులు సుధాకర్‌నాయుడు, కండెక్టర్ రమణ, శివారెడ్డి, ఎంజీవి. రమణ, రాజశేఖర్, ధనుంజయ,చిన్న, బాబురెడ్డి, రవీంద్రారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ద్వారక నాథనాయుడు, చంద్రారెడ్డి, నారాయణ, కాటమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ..

కడప కార్పొరేషన్, జులై 13, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుం దని వైకాపా సీనియర్ నాయకులు సుభాన్ బాషా, 30వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి గౌస్‌బాషా (చాక్లెట్)లు పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీ దివంగత సీఎం వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా 33వ డివి జన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, స్కేలు వంటివి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షంషీర్, నాయకులు సైపుద్దీన్, మహబూబ్ బాషా, అల్లా బకాష్, షబ్బీర్‌ఖాన్, సమీర్, స్కూలు హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకురాలికి నల్లారి నివాళి

పీలేరు, జూలై 13 ప్రభాతవార్తః



అగ్రహారం పంచాయతీ యనముల వారిపల్లె వార్డు మెంబరు హేమలత 35 ఆక స్మికంగా మృతి చెందడం బాధాకర మని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. అగ్రహారం పంచా యతీ తెదేపా నాయకులు సమాచారం అందించడంతో ఆయన గురువారం ఎను మల వారి పల్లెకు చేరుకుని హేమలత మృతదేహానికి నివాళులు అర్పించారు. వార్డు మెంబరు హేమలత మతి పార్టీకి తీరనలిలోటు అంటూ ఆయన కొని యా డారు. కార్యక్రమంలో తెదేపా నాయకలు అమరనాథ్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, బొజ్జిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, పలువురు నాయకులు సంతాపం తెలియజేశారు.

## దళితులను అవమానపరిచిన వైకాపా నాయకుడిని తక్షణం అరెస్టు చేయాలి

వాల్మీకిపురం, జూలై 13 ప్రభాతవార్తః



దళితులను అవమానపరచిన వైకాపా నాయకులు ఎన్ఆర్ఐ ప్రభాకర్‌రెడ్డిని తక్ష ణమే అరెస్టుచేయాలని స్థానిక మాల మహానాడు రా ష్ట్ర అధికార ప్రతినిధి వీర భద్రయ్య, జిల్లా అధ్యక్షులు శివయ్య ప్రభుత్వాన్ని డిమాండుచేశారు. ప్రభాకర్‌రెడ్డి మాటలకు నిరసనగా గురువారంస్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహా నాడు నాయకులతో కలిసి నిరసనలు వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ తక్షణమే దళితులకు న్యాయం చేసి ప్రభాకర్‌రెడ్డిని అరెస్టుచేసి చట్ట పరమైన చర్యలను తీసుకోవాలని డిమాండు చేశారు. ప్రభుత్వం స్పందిం చకపోతే మాలమహానాడు ఆధ్వర యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు శ్రీనివాసులు, రామమూర్తి, రమణ, ఎల్లయ్య,

## నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నల్లారి అమరనాథరెడ్డి

వాల్మీకిపురం, జూలై 13 ప్రభాతవార్తః



నియోజకవర్గ అభివద్ధి ప్రధాత స్వర్గీయ మాజీ మంత్రి నల్లారి అమ ర్నాదరెడ్డి అని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వలిగట్ల వెంకటరమణ అన్నారు. అమర నాథరెడ్డి 37వ వర్ధంతిని పురస్క రించు కుని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలోని స్వర్గీయ అమరనాథరెడ్డి కాంస్య విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు మల్లి కార్జునరెడ్డి మాట్లాడుతూ తండ్రి, మంత్రిగా కుమారుదు కిరణ్ కుమార్‌రెడ్డి సీఎంగా ఉంటూ నియోజకవర్గం అభివద్ధికి నల్లారి కుటుంబం ఎన లేని కషి చేసిం దన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గాంధీపేట రమణ, రాజేంద్రఆచారి, మురళి, ఆనంద్, రమేష్, పీవీ, సయ్యద్‌బాష, సయ్యద్, జాఫర్, ఆది, కువైట్ బాబు పాల్గొన్నారు.

## ఇలియాస్‌కు సన్మానం

కడప కార్పొరేషన్, జులై 13, ప్రభాతవార్త:



పని తీరుకు మెచ్చి 2వ సారి వైకాపా గల్ఫ్ కన్వీనర్ గా ఇలియాస్ బి.హెచ్‌కు ఇవ్వడం శుభ పరిణామమని వైకాపా సీనియర్ నాయ కులు సుభాన్‌బాషా, 33, 34 డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జిలు గౌస్‌బాషా (చాక్లెట్), అలీ అక్బర్ అన్నారు. గురువారం కడప నగరంలోని నూర్జహాన్ కల్యాణ మండ పంలో ఏపీ ఎన్టీఆర్టీఎస్ డైరెక్టర్, వైసీపీ గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పిపి కుంట వద్ద రోడ్డు ప్రమాదం 8 మందికి తీవ్రగాయాలు



గోపవరం,జులై ప్రభాతవార్త;

మండలంలోని పిపి కుంట కూడలిలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ సంఘటనలో 8 మందికి తీవ్ర గాయాలైయ్యాయి.ఓ బారీ వాహ ణానికి ఉన్న పలంగా బ్రేక్ పెయిల్ అయింది, వెనుకనే వస్తూన్న 6 వాహణాలు ఒక దానికి ఒకటి డీ కొని నుజ్జు నుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదంలో గాయ పడిన వారిని వైద్యం కోసం బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకోని క్రేయిన్‌తో ప్రమాదానికి గురైన వాహణాలను తోలగించి వాహణాల రాక పోకలను పునరుద్దరించారు.

## 12వ పీఆర్సీ కమీషన్ ఏర్పాటుపై వైఎస్ఆర్‌టీఎఫ్ హర్షం

పులివెందుల, జులై 13, ప్రభాతవార్త ః



సి.కె.వెంకటనాథరెడ్డి

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ కమీషన్ ఏర్పాటు చేయడం స్వాగతించదగ్గ విషయమని వైఎస్ఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.కె.వెంకటనాథరెడ్డి పేర్కొన్నారు. పీఆర్సీ 12వ కమీషన్ ఛైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి మన్మో హన్‌సింగ్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రకటనపై ఆయన హ ర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణపై నివేదిక రూపొం దించి ప్రభుత్వానికి అందజేయనున్నారని బుధవారం క్యాబినెట్‌లో ఈ నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వైఎస్ఆర్‌టీఎఫ్ తర పున కృతజ్ఞతలు తెలిపారు.

## సింహాద్రిపురంలో పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మ దహనం

పులివెందుల రూరల్, జులై 13, ప్రభాతవార్త ః



వాలంటీర్లపై పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, వాలంటీర్లపై ఆయన చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అని సింహాద్రిపురం వాలంటీర్లు పేర్కొన్నారు. గురువారం సింహాద్రిపురంలో పవన్‌క ల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ ఫలాలను అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాంటి చర్యలకు వక్రభాష్యాలు చెబుతూ పవన్‌కల్యాణ్ వాలంటీర్ వ్యవస్థను అవమానించే విధంగా నిండు సభ లో మాట్లాడటం సరికాదన్నారు. పవన్ తన వ్యాఖ్యలను వెనుక్కు తీసుకోకుంటే నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతంచేస్తామన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు అందించాలి

పులివెందుల రూరల్, జూలై 13, ప్రభాతవార్త ః



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ జూనియర్ కళాశా లలో చదువుతున్న పేద విద్యార్థు లకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎస్) జిల్లా కమిటి ఆధ్వర్యంలో గురువారం పులివెందుల పట్టణంలోని వైఎస్ఆర్‌విఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభించి ఒకటిన్నర నెలరోజులు గడుస్తున్నా ఇంత వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా పేద, మధ్య తరగతి విద్యార్థుల జీవితా లతో చెలగాటం ఆడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పేద, మధ్య తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా నాయకుడు వెంకటరమణ, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## రథశాల షట్టర్, సీసీ టీవిలకు మరమ్మత్తులు చేపట్టాలి

- ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీకి సీపీఎం నాయకుల వినతి

బ్రహ్మంగారి మఠం, జూలై 13 ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేం ద్ర స్వామి రథశా లకు షట్టర్ విరిగిపోవడంతో దాదాపు 2 సంవత్సరాల నుండి షట్టర్‌ను పట్టించుకునే నాధుడే కరువయ్యారని, అలాగే సీసీ కెమెరాలు కూడా పని చేయడం లేదని దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీకి సీపీఎం మండల కార్యదర్శి సానా గోవిందు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రథశాలకు షట్టర్ విరిగిపోవడంతో కనీస మరమ్మత్తులకు నోచుకోక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కుక్కలు, పందు లు, కోతులు అన్నీ అక్కడే తిరుగుతున్నాయని, బ్రహ్మంగారి ఆరాధన ఉత్స వాలకు భక్తులందరూ శోభాయమానంగా తిరిగే రథాన్ని దర్శించుకొని వారి స్వగ్రా మాలకు భక్తులు బయల్దేరుతారని, కనీసం రథశాలను పట్టించుకునే నాధుడే లేర ని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎంతో పవిత్రంగా భావించే రథశాలకు షట్టర్‌ను తక్షణమే మరమ్మత్తులు చేయించాలని, లేనిపక్షంలో భక్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. వినతిపత్రం స్వీకరించిన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ త్వరలో రథశాలకు, సీసీ టివిలకు మర మ్మత్తులు చేపడుతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్, అజయ్ కుమార్, రాహుల్, అరవింద్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం అధ్యక్షుడి నియామకం

దువ్వూరు, జులై 13, ప్రభాతవార్త:

దువ్వూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షున్ని రాష్ట్ర సహ కార సంఘం అధ్యక్షులు నియమించారు. దువ్వూరు సహకార సంఘం అధ్య క్షునిగా ఇరగంరెడ్డి విశ్వేశ్వరరెడ్డిని నియమించారు. గతంలో సంఘం అధ్యక్షునిగా ఉన్న ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా నియ మించడంతో ఆయన సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఆయన కుమారుడు ఇరగంరెడ్డి విశ్వేశ్వరరెడ్డిని నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు వచ్చినట్లు పర్సనల్ ఇన్‌ఛార్జి సీఈవో రామ్మోహన్ తెలిపారు.

## ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

- ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజు

తంబళ్లపల్లె, జులై 13, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రం లోని శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో చేరడానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇన్ ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఐటీఐలో ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, డ్రాఫ్ట్‌మెన్, సివిల్ కోర్సులకు టెన్త్ పాస్, ఇంట ర్మీడియట్ పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈనెల 31వ తేదీ లోపు ఆన్‌లైన్ ఐటీఐ.ఏపీ.ఆర్‌టీవీ.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 3వ తేదీన 10 గంటలకు దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఐటీఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులకు అడ్మిషన్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని దరఖాస్తుదారులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలి

### మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

రామాపురం, జూలై 13 ప్రభాతవార్త :



ప్రతి విద్యార్థి కష్టపడి కాకుం డా ఇష్టపడి చదవాలని అప్పుడే ఉజ్వల భవిష్యత్తుకు దోహదప డుతుందని లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు మండలంలోని నీలకంఠరావుపేట దర్బార్ సాయి మందిరంలో గురువారం ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం తర గతి గదులు దాతల సహకారం అన్ని రకాల మౌలిక వసతులతో ఉన్న ఈ పాఠ శాలలో విద్యార్థులు మంచిగా చదివి ఉత్తీర్ణతా శాతం పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు

విశ్రాంతి ఉపాధ్యాయుని పరామర్శ:

విశ్రాంత ఉపాధ్యాయుడు గడికోటకు వంశానికి ముఖ్య అనుచరుడు అయిన సి ఎస్ అబ్దుల్ హుస్సేన్ ను మోహన్ రెడ్డి పరామర్శించారు ఇటీవల అనారోగ్య పరిస్థితుల కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సమా చారం తెలిసి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు అలాగే అక్కడే ఉన్న మరో విశ్రాంతి ఉపాధ్యాయులు సిఎస్ షేక్ హుస్సేన్‌ను కూడా పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి సర్పంచ్ అయూబ్ ఖాన్ జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ సహదేవ రెడ్డి పురుషోత్తం రెడ్డి రామ సుబ్బారెడ్డి ఇంతియాజ్ దర్బార్ అబ్దుల్ రజాక్ మహేష్ పాఠశాల కరస్పాండ్ సత్యమయ్య శంకరయ్య తదితరులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు వరం

### మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి

రామాపురం, జూలై 13 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్ర మం బడుగు బలహీన వర్గాల ప్రజలంద రికీ వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే మో హన్ రెడ్డి అన్నారు. మండలంలోని నిలకం ఠరావు పేట. హసనాపురం గ్రామంలోని పప్పిరెడ్డి గారి పల్లి సచివాలయ పరిధి లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం ఆ గ్రామ సర్పంచ్ ల ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. నీలకంఠరావుపేటలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సారధ్యంలో ప్రజల ముంగి టికే సేవలు అందించడం అభినందనీయమన్నారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా ఇంకొక అడుగు ముందుకేసి జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల సర్టిఫికెట్లు, సేవలను అందించడం వైయ స్సార్ ప్రభుత్వ కే దక్కిందన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చేర్మెన్ కర్లపు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అనేక అభి వృద్ధి పథకాలను చేపట్టడం మన అదృష్టమన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు సుస్మిత. ఇన్ ఇన్చార్జి తాసిల్దార్ అరవింద కిషోర్ .ఎంపీ డీవో హైదర్ వల్లి ఈవో పి ఆర్ డి ఉషారాణి. ఏపి ఎం దేవసేన. సర్పంచ్ ఆంజ నేయులు మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు పటాన్ ఆయుబ్ ఖాన్ అజమ్ మాజీ ఎంపీపీ నక్క నారాయణ. నసిరిన్ సుల్తానా జాకీర్ హుస్సేన్ సహదేవరెడ్డి, పురుషోత్తం రెడ్డి. రాం సుబ్బారెడ్డి. సిరాజ్. ఇంతియాజ్, రషీద్, న్యాయంతుళ్ళ, మహేష్, శ్రీనువాసులు, దర్బర్, అబ్దుల్ పంచాయతీ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి. ఒబులమ్మ. వీఆర్వో నర్సింలు సచివాలయ సిబ్బంది వాలంటరీలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి

ప్రొద్దుటూరు, జూలై 13 ప్రభాతవార్త :



ప్రభుత్వ జూనియర్ కళాశా లలో చదివే విద్యార్థులకు ప్రభుత్వ మే ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రొద్దు టూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర గురువారం విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్య క్షులు సురేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్ లు మాట్లాడుతూ కళాశాలలు ప్రారంభించి నెలలు గడుస్తూన్న ఇంతవరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుంటే విద్యా ర్థులు ఎలా చదువుకుంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యా హ్న భోజనం పెట్టేవారని, మధ్యలో ఆపేసారని వారు తెలిపారు. ఇప్పటికైనా అలా జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని వెంటనే జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో భాస్కర్ శివ వినయ్ శివ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వాలంటీర్లను విమర్శించడం పవన్ కళ్యాణ్‌కు సరికాదు

రామాపురం, జూలై 13 ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లను విమర్శించడం సరికాదని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్పి ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేటలో గురువారం వాలంటీర్లతో కలిసి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఫోటో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా పరిస్థితులలో కూడా కరోనాను లెక్కచేయకుండా వాలంటర్లు బేషజాలు లేకుం డా ఎంతో సేవ చేశారని వారి సేవలను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు వాలంటీర్ల ను కొనియాడారని ఆయన అన్నారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్లును విమ ర్శించడం సిగ్గుచేటు అన్నారు జగనన్న ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన అన్ని రకాల హామీలను 95% పైగా హామీలు అమలు చేశారని దీంతో ఏ సర్వే చూసిన 2024 లో కూడా ఎన్ని కూటములు ప్రతిపక్షాలైన అధికారం వైసీపీకే దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు పార్టీ అధినాయక ఉన్న పవన్ ఒక చోట కూడా గెలవలేని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడడం సిగ్గుచేటు ఇలియాస్ వాలంటీర్లు అన్నారు.

## గ్రామీణాభివృద్దే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ సుధా

గోపవరం,జులై13, ప్రభాతవార్త;



గ్రామీణాభివృద్దే జగనన్న సరక్ష ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు. మండలం లోని రచాయిపేట సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలకు సంబందించిన ఫలాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు చేసట్టామన్నారు.ప్రస్తుతం 11 రకాలైన పలు అంశాలకు చెందిన దృవీకరణ పత్రాలను ఉచితంగా ప్రజలకు అందచేస్తూన్నామనారు.ప్రధానంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పలు రకాలైన కార్యక్రమాలను రూపొందించామన్నారు.అనంతరం 241 దృవీకరణ పత్రాలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికారు జనరెడ్డి, బ్రాహ్మణపల్లె సింగల్‌విండో అధ్యక్షులు వెణుగోపాల్‌రెడ్డి,తాహాశీల్దారు.దామోదర్‌రెడ్డి,ఎంపిడిఓ హరినారాయణ, ఎంఎస్ఓ నాగారాజు,డిడిఓ వెంకటసుబ్బయ్య,కార్యదర్శి నికిత,ఈఓపిఆర్‌డి షేక్ హసీనా,ఆ పార్టీ ప్రదాన నాయకులు, ఆయా శాఖాదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు చెప్పండి... పరిష్కరిస్తాం : ఎంపిడిఓ

వీరబల్లి, జులై 13, ప్రభాతవార్త



మీ సమస్యలు చెప్పండి మేము పరిష్క రిస్తాం అని ఎంపిడిఓ మల్లీ శ్వరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సుర క్ష కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని పలు వీదుల్లో తిరిగారు. ఈ కార్యక్రమం లో ఆమె మండల వైసీపీ నాయకుడు గాలివీటి. వీరణ గిరెడ్డితో కలసి వీది లైట్లు ను ఏర్పాటు చేశారు. అనం తరం గ్రామంలోని మురికినీటి కాల్వ లను పరిశీలిం చారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మీ సమ స్యలు ఏమిటో చెప్పండి మేము తీరుస్తాము అని అడిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జగనన్న సురక్ష కార్యక్రమం అనేది ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షే మ పలాలు ఇంకా ఎవరికైనా అందక ఇబ్బంది పడుతూ ఉంటే అలాంటి వారికోసం ఈ జగనన్న సురక్ష అన్నారు. ముఖ్యంగా కుల, ఆదాయ, రేషన్, ఆధార్, ఫ్యామిలీ మెంబెర్స్, జనన,మరణ ధృవకరణ పత్రాలు అంది స్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చంద్రుడు, ఎంపిడిఓ ఆఫీస్ సబ్బంది వార్డు మెంబర్ నార్జల ప్రసాద్ పాల్గొన్నారు.

## సిపి సుబ్బారెడ్డిని పరామర్శించిన ఎంపి, ఎమ్మెల్యేలు

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిపి సుబ్బారెడ్డి ఇటీవల అనా రోగ్యానికి గురై బెంగుళూరులో మెరుగైన చికిత్సలు పొందారు. విషయం తెలుసు కొన్న రాజంపేట ఎంపి, లోకసభపక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు గురువారం సిపి సుబ్బారెడ్డి స్వగృహానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయనతో కొద్దిసేపు ఆరోగ్యకర విషయాలకు సంబంధించి చర్చించారు. కార్యక్రమంలో వారి వెంట ప్రభుత్వ చీఫ్‌విఫ్ ప్రసాద్ రాజు, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, వైకాపా నాయకులు బాబ్‌జాన్, చంద్రమోహన్‌రెడ్డి, మౌలి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 16 నుంచి సిపిఐ బస్సుయాత్ర

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 16నుంచి సెప్టెంబర్ 6వరకు సేవ్ ఆంధ్రప్రదేశ్ ఇండియా అనే నినాదంతో బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జి.ఈశ్వరయ్య తెలిపారు. గురువారం ఎస్‌టియూ టివిరెడ్డి భవన్‌లో సిపిఐ నాయకులతో కలసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవు తున్నా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. రాష్ట్రంలో శాండ్, ల్యాండ్, వైన్, మైన్, బియ్యం భూ కబ్జాలు విజృంభిస్తున్నాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని నీరు గార్చారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తి గా క్షీణించాయన్నారు. బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో నాయకులు పిఎల్.నరసింహులు, మహేష్, క్రిష్ణప్ప, సురేష్‌కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మిథున్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు

రామసముద్రం, జులై 13 ప్రభాతవార్త :



మండలంలోని వైసిపి నాయకులు రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గురువారం మదనపల్లెలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఎంపితో మండలం లోని పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లుపై మాట్లాడారు. ఎంపిని కలిసిన వారిలో జడ్పిటిసి రామచంద్రారెడ్డి, ఎంపిపి కుసుమకుమారి, కన్వనర్ భాస్కర్ గౌడు, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్ సుబ్బారెడ్డి, ఉదయ్‌శంకర్‌రెడ్డి కొండూరు క్రిష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రెడ్డప్ప నాయుడు, తిప్పరాజు, నాయకులు సిహెచ్ ప్రకాష్, జీకే చంద్ర కలరు.

## రెండు రోజులపాటు వాలీబాల్ టోర్నమెంటు

రామసముద్రం, జులై 13 ప్రభాతవార్త :

మండలంలోని దిగువహరిజనవాడలో ఈనెల 15, 16వ తేదీల్లో రెండు రోజులు పాటు వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనంద్‌బాబు (నాని) మొదటి వర్ధంతి సందర్భంగా ఈటోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 14వతేదిలోపు తమ పేర్లను నమోదు చేసు కోవాలని తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.716, వాలీబాల్ టోర్నీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.10లు చొప్పున ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## దుర్గాలమ్మదేవి జాతర

రామసముద్రం, జులై 13 ప్రభాతవార్త :



మండలంలోని బిసికాలనీలో వెలసి యున్న పురాతన దుర్గాలమ్మ జాతర గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మహిళలు దీలు బోనాలు పట్టి మొక్కులు తీర్చుకొన్నారు. అనంతరం అమ్మవారిని ఊరేగించారు. ఈ సందర్భం గా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలుచేసి మొక్కులు తీర్చుకొన్నారు.

## పవన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వారిపై కేసులు పెట్టాలి

జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్

మదనపల్లెక్రైం, జులై 13 ప్రభాతవార్త:



పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని జన సేన పార్టీ రాయల దక్షణ కోస్తాల సం యుక్త సమన్వయకర్త డాక్టర్ మైఫోర్స్ మహేష్ డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మదనపల్లెలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన చోట పసుపునీటితో శుద్ధి చేశారు. అనంతరం రోడ్డుపై నిరసన వ్యక్తం చేవారు. విషయం తెలుసుకొన్న సిఐలు మురళీక్రిష్ణ, మహబూబల్‌బాషా, ఎస్ఐలు అడ్డుకొని పసుపునీటి క్యాన్‌లను తొల గించారు. మైఫోర్స్ మహేష్ అధికార వైసిపికి ఓ చట్టం, ప్రతిపక్ష పారిటలకు మరో చట్టంఅని ప్రశ్నించారు. వైపిసి నాయకులపై కేసు నమోదు చేయని పోంలో కోర్టు ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎస్‌యూ నూతన నగర కమిటీ ఎన్నిక

కడప ఎడ్యుకేషన్, జులై 13, ప్రభాతవార్త:

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జరుగు ఉద్యమ పోరాటాల్లో నగర కమిటీ సభ్యులు ముందుండాలని పీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు పిలుపు నిచ్చారు. గురువారం నాడు ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ కడప నగరంలోని మున్సిపల్ పాఠశాలలో చాలా చోట్ల ఇస్కాన్ గోరుముద్దలో మెనూ అమలు కాలేదన్నారు. దీని కారణంగా సగానికి పైగా పిల్ల లు ఇంటి వద్ద నుంచి క్యారీలు తెచ్చుకుంటున్నారని తెలిపారు. అదే విధంగా కొన్ని పాఠశాలలో నాడు నేడు పనులు పూర్తి కాక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూత న కడప నగర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ప్రేమ్ కుమార్ కార్యదర్శిగా నరసింహ, ఉపాధ్యక్షులుగా తరుణ్, కేశవ, ఆకాష్, సహాయ కార్యదర్శులుగా భాగ్య రాజు, నాని, సభ్యులుగా నాగరాజు, గౌతం, వినోద్ కుమార్, ఓబులయ్య ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అధికార పక్షం నుంచి విమర్శలు ఎదుర్కొన్న అధికారులు

కమలాపురం, జులై 13, ప్రభాతవార్త:



కమలాపురం అగ్రికల్చర్ ఏడీ కార్యా లయంలో గురువారం జరిగిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో రాష్ట్ర ఉద్యాన శాఖ ఛైర్మన్ సంబ టూరు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్న సమావేశంలో జడ్పీటీసీ భర్త జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి తురకపల్లి రాజశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ విద్యుత్తు శాఖకు సంబంధించిన సర్వీస్ కోసం రెండు, మూడు సంవత్స రాలు దాటినా ఇంత వరకు సర్వీసు ఇవ్వ కుండా కాలయాపన చేస్తున్న విద్యుత్తు శాఖ అధికారులపై మండిపడ్డారు. ఇదే అంశంపై డీసీఎంఎస్ వైస్‌ఛైర్మన్ రాజు పాలెం సుబ్బారెడ్డి మాట్లాడుతూ అధికార పక్షంలో ఉన్న నాయకులమైన మాకే ఇలా జరిగితే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని అధికారులనుద్దేశించి విమ ర్శించారు. మండల కన్వీనర్ సుధా ఉత్తమారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో పశుపోషకులు వివిధ కారణాలతో పశువులు చనిపోతే వాటికి నష్టపరి హారం ఇంత వరకు చెల్లించకపోవడం శోచ నీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు పశు బీమాను ఆయా యజమానులకు వచ్చేటట్లు కృషి చేయాలని కోరారు. ఈవైసీపీ ప్రభుత్వంలోని అధికార పార్టీ సభ్యులే తమ సమస్యలు పరిష్కరించడండి అం టూ అధికారులను మొరపెట్టుకుం టుంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అంటూ అధికార పార్టీ సభ్యులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కార్య క్రమంలో అగ్రికల్చర్ ఏడీ నరసిం హారెడ్డి, మండల తహసీల్దార్ సరస్వతి, ఏవో సరస్వతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుల్లారెడ్డి, అగ్రికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ రహిత విశ్వవిద్యాలయంగా వైవీయూ

వైవీయూ జులై 13, ప్రభాతవార్త




ర్యాగింగ్ రహిత విద్యాల యంగా వైవియు పేరుపొందేందుకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సమన్వయ కర్త డా. ఎన్. వెంక ట రామిరెడ్డి అన్నారు. ర్యాగింగ్ వ్యతిరేక వారోత్సవాలు ఈనెల 12 నుండి 18 వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వ హించారు. ప్లకార్డులు ప్రదర్శించి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎన్. వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం వల్ల ఎదురయ్యే పరిణామాల పట్ల అవగాహన, చైతన్య కార్యక్రమాలను ప్రధా నాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న మన్నా రు. వేమన విశ్వవిద్యాలయం ఎన్. ఎస్. ఎస్ - 2 విభాగం ప్రోగ్రామ్ ఆఫిసర్ డా. యస్. పి. వెంకట రమణ ఆధ్వర్యంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు ర్యాగింగ్‌కు పాల్పడిన వారి పట్ల చట్టాలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు.

## సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి భూమి పూజ



ప్రొద్దుటూరు జులై 13, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘ పరిధిలోని 15వ వార్డు బాలాజీ నగర్‌లో 20 లక్షల అంచనా వ్యయంతో సిసిరోడ్లు నీటి కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గురువారం పూజ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఈ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టామని, గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం 20 లక్షలతో సిసి రోడ్లు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. స్థానిక వార్డు కౌన్సిలర్ ఎం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సహాయ సహకారాలతో 15వ వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు అందులో భాగంగా 20లక్షలతో సిసి రోడ్లు కాలువలు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేయడం సంతోషకరమన్నారు వార్డులోని ఇంకా మిగిలి ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చానని ఆయన సాను కూలంగా స్పందించి వార్డులో ఎలాంటి సమస్య లేకుండా త్వరితగతిన పరిష్కా రం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వార్డులోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తనను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్ చైర్మన్ వెల్లాల కుమార్ రెడ్డి మాజీ కౌన్సిలర్ శివకుమార్ మున్సిపల్ డిఈ రమణయ్య వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైస్‌ఎంపీపీ-1గా యదుభూషణ్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

గాలివీడు జులై 13, ప్రభాతవార్త



మండల పరిషత్ వైస్ ఎంపీపీ-1గా గాలివీడు-3 ఎంపీటీసీ మిట్ట పల్లి యదు భూషణ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ముని రామయ్య తెలిపారు. గురువారం మండ ల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు వైస్ ఎంపీపీ ఎన్నిక జరిగింది.పూలకుంట ఎంపిటిసి గడ్డం చంద్రారెడ్డి ప్రతిపాదించగా నూలి వీడు ఎంపిటిసి అమానుల్లా బలపరిచగా యదుభూషణ్‌రెడ్డికి మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు మద్దతు తెలపడంతో వైస్ ఎంపీపీగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ముని రామయ్య ప్రకటించారు. వైస్ ఎంపీపీగా ఎన్నికైన యదు భూషణ్ రెడ్డి'ని ఎంపీపీ, వైకాపా మండల నాయకులు, అధికారులు, స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వైస్ ఎంపిపి- 1 యదు భూషణ్ రెడ్డి మాట్లాడుతూ తను ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, ఎన్నికలో పాల్గొన్న ఎంపి టీసీలకు, మండల నాయకులకు, ఎలక్షన్ అధికారులకు కృత జ్ఞతలు తెలి పారు. తనకు ఇచ్చిన బాధ్యతను సరైన మార్గంలో చిత్తశుద్ధితో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పద్మావతమ్మ, ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి, ఈఓపిఆర్డీ శేఖర్ నాయక్, ఏవో జాబిర్ అహమ్మద్,మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, యంపిటిసిలు శ్రీనివాసులు, సరస్వతి మాజీ ఎంపీటీసీ చిన్న రెడ్డి, వైసిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, వేణుగోపాల్, సచివాలయ కన్వీనర్ సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గంగాధర్‌నాయుడు, స్థానికులు సభాపతి నాయుడు శ్రీనివాసులునాయుడు, వీరాంజీనాయుడు ఆనంద్, నాగేశ్వరరావు, సూరి పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు పదానం చేసిన ఎమ్మెల్యే

కమలాపురం, జులై 13, ప్రభాతవార్త:



నగర పంచాయతీలోని 4వ వార్డు సచివాలయంలో గురువారం జరిగిన జగ నన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని 11 రకాల సర్టిఫికెట్లు అర్హులైన వారందరికి ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేటి వైవీయూ డిగ్రీ పరీక్ష వాయిదా

వైవీయూ జులై 13, ప్రభాతవార్త

వైవీయు పరిధిలో ఈనెల 14వ తేదీన జరగాల్సిన డిగ్రీ పరీక్ష వాయిదా వేస్తున్నట్టు యోగి వేమన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధి కారి ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు 14వ తేదీ రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చిన కారణంగా వైవీయు పరిధిలో శుక్రవారం జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తున్నట్టు పేర్కొ న్నారు. వాయిదా పడ్డ పరీక్ష ఈ నెల 21 తేదీన నిర్వహిస్తామని తెలి పారు. కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.

## వృద్ధురాలికి రక్తదానం

ప్రొద్దుటూరు జులై 13, ప్రభాతవార్త



ప్రొద్దు టూరు పట్ట ణం లోని రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం నందు ప్రమాద వశాత్తు గాయపడ్డ వృద్ధురాలు రామ సుబ్బ మ్మ 77సంవత్సరాల వృద్ధురాలిని ఆపరేషన్ కొరకు సాయి శ్రీ ఆసుపత్రి నందు చేర్పించగా అక్కడి డాక్టర్ నిరంజన్ రెడ్డి సూచన మేరకు ఓ పాజిటివ్ రక్తం అవసరమని తెలుపగా వృద్ధాశ్రమ నిర్వాహకులు పోలిచెర్ల సుబ్బరాయుడు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణను సంప్రదించగా సభ్యుడు గూడూరు సుబ్రమణ్యం చేత రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా రక్త దాతకు సత్యనారాయణ ధన్య వాదాలు తెలిపారు.

## ప్రమాదం జరిగేంతవరకు పట్టించుకోరా?

చిట్వేలి, జులై 13 ప్రభాతవార్త



విద్యుత్తు స్తంభాలు కూలి పోయి ప్రజలకు ప్రమాదాలు జరిగేంతవరకు విద్యుత్తు అధికారులు పట్టించుకోరా అని చిట్వేలి మండలం సి.కందుల వారిపల్లె సర్పంచ్ యామల శ్రీదేవి ఆరోపించారు. ఆమె గురువారం మాట్లాడుతూ మా గ్రామంలో విద్యుత్తు స్తంభాలు ఇప్పటికే కొన్ని పడిపోగా మరికొన్ని కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అటు ప్రజలకు జంతువులకు ప్రమాదం పొంచి ఉన్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పడిపోయిన స్తంభం వద్ద పొరపాటున పిల్లలు వెళితే ప్రాణాపాయం ఉంటుందన్నారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను వెంటనే పునరుద్ధరించి రైతులకు వ్యవసాయం కుంటుపడన్వికుండా ఆదుకోవాలని లేకుంటే కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాలు రామాంజనేయులునాయుడు, రెడ్డయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సేవలలో పెనుమార్పులకు శ్రీకారం

– విద్యుత్తు ఏఈ కిరణ్‌కుమార్

ఓబులవారిపల్లె, జులై 13, ప్రభాతవార్త:



విద్యుత్తు సేవలలో పెను మార్పులకు శ్రీకారం చు డుతున్నట్లు విద్యుత్తు ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం కొర్లకుంట సబ్ స్టేషన్లు ఆపరేటర్లకు ఏడీ భాస్కర్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు ఎల్సీలు ఇచ్చేటప్పుడు నియమ నిబంధనలు అధికారుల ఆదేశాల మేరకు విధులు చేపట్టడం వివిధ విద్యుత్తు సేవలకు సంబంధించి రైతులకు ఇంటి యజమానులకు విద్యుత్తు సమస్య ఏర్పడినప్పుడు లైసెన్సులు సకాలంలో స్పందించి వారికి అందుబాటులో ఉండి విద్యుత్తు సమస్య లు పరిష్కరించాలన్నారు.

### నేడు విద్యుత్తు నిలిపివేత

ఇటీవల పెనుగాలులకు కొన్ని స్తంభాలు నేలకొరగడం, మరికొన్ని కాలం చెల్లి నవి ఉండడంతో వాటిని మార్పిడి చేయాల్సిన పరిస్థితి వల్ల విద్యుత్తు సరఫరాకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివే యడం జరుగుతుందని వినియోగదారులు రైతులు సహకరించాలని కోరారు.

## జగనన్న ప్రతి హామీని పూర్తి చేశారు




పోరుమామిళ్ళ రూరల్, జులై 13 ప్రభాతవార్త :

పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డి పల్లి సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా పి నాగార్జున రెడ్డి ప్రభుత్వ సల హాదారు పంచాయతీరాజ్ జనరల్ డెవల ప్మెంట్ హాజరై మాట్లాడుతూ జగనన్న ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నూటికి 98 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. సచివాలయ నవరత్నాల కార్యక్రమాన్ని 42 రకాల సేవలను ప్రజలకు అందుబాటులోకి రావడం జరిగిందని, ఇప్పుడు ప్రతిపక్షాలు జగనన్న ముఖ్యమంత్రి ఏం చేశారని ప్రశ్నిస్తున్నారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏమి చేయలేదో చెప్పాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం లో 11 రకాల సేవలను తీసుకురావడం జరిగిందని ప్రతి వాళ్ళింటరు ప్రతి ఇంటికి పోయి వారి సమస్యలు తెలుసుకుని ఒక వారం రోజుల్లోనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా ఇప్పుడు చేయడం జరిగిందన్నారు.14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు చంద్రబాబు చేసింది ఏమీ లేదని చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. చంద్రబాబు ఎప్పుడు వచ్చినా రాష్ట్రానికి కరువే వస్తుందని, జగనన్న వచ్చిన తర్వాత రాష్ట్రంలో బాగా వర్షాలు పడి పంటలు బాగా పడ్డాయని, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సి. బాషా, చెన్ను రాజశేఖర్, తాసిల్దార్ ఎంపీడీవో, ఎంపీటీసీ, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముద్దలదొడ్డిలో జగనన్న సురక్ష కార్యక్రమం రసాభస



తంబళ్లపల్లె, జులై 13, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారి పల్లి (ముద్దలదొడ్డి)లో గురువారం జగ నన్న సురక్ష కార్యక్రమం రసాభసగా మారింది. ఉదయం సర్పంచ్ వేణు గోపాల్ రెడ్డి గైర్హాజరవడంతో ఉపసర్పంచ్ శంకరమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ జరి గింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సందప్ప జగనన్న సురక్ష కార్యక్రమం ప్రయో జనాలను గ్రామసభ కూలంకశంగా వివరించారు. ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధి పొంది తమ సమస్యలను పరిష్కరించుకోవా లన్నారు. సింగల్ విండో మాజీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర మాటాడ ుతూ తంబళ్లపల్లె మండలంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి తంబళ్లపల్లె మండలంతో పాటు బాల్‌రెడ్డిగారిపల్లి పంచాయతీని సైతం అభివృద్ధి బాటలో నడిపించి గతం లో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి ఎమ్మెల్యే చేసి ప్రజల హృదయాల్లో నిలిచినట్లు చెప్పారు. ఇలా గ్రామసభ జరుగుతుండగానే స్థానికంగా గల ఓ రైతు భూ వివా దం ఇక్కడే పరిష్కరించాలని పట్టు బట్టారు. ప్రత్యేక అధికారి, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంత నచ్చజెప్పినా ఆ రైతు మొండిపట్టు పట్టాడు. ఈ సమ స్యపై మరికొందరు రైతులు తోడై గ్రామసభ గందరగోళంగా మారింది. దీంతో అధికారు లు విధిలేని పరిస్థితుల్లో గ్రామ సభకు వచ్చిన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఆదరా బాద రాగా పంపిణీ చేసి మమ అనిపించారు. గ్రామసభ ముగిసిపోవడంతో ఎం తో ఉత్సాహంతో వచ్చిన ప్రజలు ఉసూరుమంటూ తరలివెళ్లారు. కార్య క్రమంలో ఎంపీటీసీ అప్పిరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఆర్ఐ రవీంద్ర, సీహెచ్ఓ సుమతి, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, సీసీ ఆదిలక్ష్మి, వీఆర్ఓ వీరభద్ర, కార్యదర్శులు నరసింహులు, రంజిత్, నందా, రహీం, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా ఇవ్వాలి

కడప ఎడ్యుకేషన్, జులై 13, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం ఇంటర్మీడియట్ రీజనల్ జాయిం ట్ డైరెక్టర్ ఎస్.రవికి వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 439 ప్రభుత్వ, 131 ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులలో నూటికి 70% మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులేనని, ఈ కాలేజీల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నీచర్, ల్యాబ్, లైబ్రరీ, తరగతి గదుల కొరత, లెక్చరర్ల లేమి వంటి సమస్యలతో విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచి తంగా ఇవ్వలేమని చేతులెత్తేసిందని విమర్శించారు. ఇంటర్ బోర్డులో ఉన్న రూ. 126 కోట్లను నాడు-నేడు పనులకు, జగనన్న ఆణిముత్యాలకు దారి మళ్లించిన ప్రభుత్వం కేవలం రూ.16 కోట్లతో ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వొచ్చని, కానీ ప్రభుత్వానికి మాత్రం చేతులు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, రాష్ట్ర కోశాధికారి ఎస్.కె.జాకీర్, నాయకులు శ్రీనాథ్ పాల్గొన్నారు.

## నేడు మాలేనత్తంలో జగనన్న సురక్ష

రామసముద్రం, జులై 13 ప్రభాతవార్త :

మండలంలోని మాలేనత్తం, ఎలువానెల్లూరు పంచాయితీల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ నందకిశోర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, వైఎస్ ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, మండల నాయ కులు, సర్పంచ్‌లు పార్టీ కన్వీనర్లు, గృహసారధులు అందరూ విచ్చేసి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని నందకిషోర్‌రెడ్డి తెలిపారు.

## జగనన్న సురక్ష.. ప్రతి కుటుంబానికి రక్ష..

– పథకం అయినా.. సర్టిఫికెట్ అయినా మీ ఇంటి వద్దకే..



పెండ్లిమర్రి, జులై 13, ప్రభాతవార్త:

జగనన్న సురక్ష కార్య క్రమం కమలాపురం నియోజక వర్గంలో పెండ్లిమర్రి మండలం కొండూరు సచివాలయంలో 11 రకాల సర్టిఫికెట్లు మీ గ్రామ వార్డు సచివాలయాలలో ఎలాం టి రుసుము లేకుండా కమలా పురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే కాదు మొత్తం ప్రపంచంలోనే ప్రజల కోసం గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసిన ఏకైక ముఖ్య మంత్రి మన జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. మొత్తం 186 అభ్యర్థనలకు గాను 186 అభ్యర్తనలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కొత్తగంగి రెడ్డిపల్లెలో కూడా నిర్వహించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ బాలయ్య, తహసీ ల్దార్ ఉదయభాస్కర్ రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ ప్రసాద్, రాజారెడ్డి, నాగిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శివారెడ్డి, పంచా యతీ కార్యదర్శి చంద్రశేఖర్, మండలస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో హరిత భారత్‌పై అవగాహనా కార్యక్రమం

ప్రొద్దుటూరు అర్బన్ జులై 13, ప్రభాతవార్త



బొల్లవరం శ్రీ చైతన్య స్కూలులో ప్రతిష్టాత్మ కంగా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగం గా గురువారం నాడు హరిత భార త్ అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ఏజి ఎం నాగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ రాజారెడ్డి, టూ టౌన్ సిఐ ఇబ్రహీం, త్రీటౌన్ సి.ఐ నారాయణ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొ ని, పిల్లలకు మొక్కల ప్రాముఖ్యతను తెలియ జేశారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని,ప్రతి ఒక్కరు ఒక మొక్కను ప్రతి సంవత్సరం పుట్టిన రోజు పండుగ నాటికి నాటా లని, వాటిని పెంచి పెద్ద చేస్తే అవి మనల్ని కాపాడతాయని తెలియజేశారు. పర్యావరణాన్ని మనం రక్షిస్తే అది మనల్ని కాపాడుతుందని, చెట్లు మనకు ఊపిరితిత్తులు లాంటివి అని సమా జంలో కాలుష్యాన్ని కలుషిత వాయువులను గ్రహించి స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇస్తాయని, మానవ విజ్ఞానం అభివృద్ధి అయ్యే కొద్దీ మానవుడు తన విలాస జీవితానికై చెట్లను నరికి అడవులను నాశనం చేసి ప్రకృతి అసమతుల్యతను గావిస్తున్నా డని దీనివలన భూమి వేడికి పోతున్నదని, భావితరాలకు సరిపడు వనరులు నశించి పోతున్నాయి. వాతావరణ కాలుష్యం ప్రబలిపోతున్నని భూమి లోని ఇసుక, లవణాలు క్షీణించి రాబోయే తరాలలో స్వచ్ఛమైన నీరు కూడా కొరత కాబడుతున్నదని పిల్లలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వినోద్ కుమార్, కోఆర్డినేటర్ మురలి, ఇన్చార్జిలు సుధాకర్, నాగేంద్ర, వినయ్,వరలక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొని భారీ ర్యాలీగా అందరూ మొక్కలు నాటాలని వాటిని పర్యవేక్షించు కోవాలని తెలియజేశారు.

# జూలై 15 నుండి ప్రజలకు అందుబాటులో గరండాల్ రివర్ ఫ్రంట్

పులివెందుల రూరల్, జూలై 13, ప్రభాతవార్త :



నామమాత్రపు రుసుముతో జూలై 15 నుండి గరండాల్ రివర్ ఫ్రంట్ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో ప్రారంభించబడిన గరండాల్ రివర్ ఫ్రంట్, రాణితోపులను నిర్వహించే విషయమై మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి, ఫారెస్టు అధికారులతో కలిసి గురువారం ఓఎస్డీ చర్చించారు. ప్రవేశరుసుము రూ.20, బోటింగ్‌కు రూ.50, వాకింగ్ చేసే ప్రజలకు నెలకు రూ.300గా ధర నిర్ణయించాలని తెలిపారు. అలాగే ధరల బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.

# రైతు ఆత్మహత్య బాధాకరం



వేంపల్లె, జూలై 13, ప్రభాతవార్త ః

వేంపల్లె మండలం అలవలపాడు గ్రామానికి చెందిన ఎద్దుల సాంబశివారెడ్డి అనే రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అని మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. వేంపల్లె ప్రభుత్వాసుపత్రిలో ఉన్న సాంబశివారెడ్డి మృతదేహాన్ని ఆయన పరిశీలించి నివాళులర్పించారు. ఈయన వెంట వేంపల్లె మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డి, మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, మండల మైనార్టి కన్వీనరు తెలంగాణ వలి, వేంపల్లె మండల బీసీ అధ్యక్షులు మల్లికార్జున, వేంపల్లె మండల ఎస్సీ అధ్యక్షులు వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, డక్కారమేష్, జబీబుల్లా, ఎస్సీ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, గూడూరు నాగభూషణం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష




దువ్వూరు, జులై 13, ప్రభాతవార్త:

గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అధికారులందరూ గ్రామ సచివాలయానికి వస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎక్కుపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నారని ఒక్కో సచివాలయ పరిధిలో కనీసం 200కు పైగా సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతోందన్నారు. దీని ద్వారా ప్రజలకు ఆర్థికంగా ఎంతో వెసులుబాటు ఉందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాకుమారి, ఏవో నాగేంద్ర బాబు, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాం

– ఆదినారాయణరెడ్డి



కడప వైద్యవిభాగం, జులై 13, ప్రభాతవార్త:

వచ్చే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలయిక ఖచ్చితంగా జరుగుతుందని, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మార్పు కూడా పొత్తుకు సంకేతమని మాజీ మంత్రి బీజేపీ నేత ఆదినారాయణరెడ్డి అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఓ కలుపు మొక్క అని జగన్‌ను ఎవరూ కలుపుకోరన్నారు. జగన్‌పై ఉన్న కేసులు బయటికి తోడి మోడి తొక్కుతారన్నారు. వివేకా హత్య కేసులో నాపై నిందలు మోపి 2019 ఎన్నికల్లో రాష్ట్రమంతా వాడుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ వైనాట్ జీరో అన్నారు. ప్రొద్దుటూరులో ఇద్దరి స్థలం వివాదంపై మా తమ్ముడు పంచాయతీ చేస్తే ఆ కేసు మా తమ్ముడిపై తప్పుడు కేసు నమోదు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, లక్ష్మణ్, దస్తగిరి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యేకి వినతి

నందలూరు, జులై 13 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని నందలూరు పంచాయతీ పరిధిలో ఈదరపల్లి గ్రామం గత 20 సంవత్సరాల నుండి బత్తల పద్మావతి అనే మహిళ సర్వేనంబరు 1138/1లో 1.11 ఎకరాల భూమి కలిగి వ్యవసాయం జీవనోపాదిగా చేసుకుంటూ ఉన్నారు. వారికి ఆ సర్వేనంబరే మీదనే అప ్పట్లో ఉన్న విఆర్ఒ కొండయ్య తెల్చి చెప్పడంతో ఆ భూమిలో వరి పండించుకుంటూ ఉండేవారు. కొన్ని నెలల క్రితం ఆ భూమి వీరారెడ్డి అనేవ్యక్తి తనదేనని ఆన్‌లైన్‌లో తనపేరు ఉందని వచ్చి తహశిల్దారు, సర్వేయర్‌లకు వినతిపత్రం అందజేయడంతో కథ మొదటికి వచ్చింది. సర్వేయర్, తహశిల్దారులతో కలిసి ఆ స్థలాన్ని పరిశీలించగా 183/1 వీరారెడ్డిదని, 1183/2 బత్తల పద్మావతి భూమి అని చెప్పడం జరిగింది. అక్కడ వరకు బాగానే ఉన్నా 1183/2 సర్వేనంబరులో ఎటువంటి పత్రాలు లేనటువంటి వ్యక్తి కబ్జా చేసి ఆ భూమిని తనదేనని భూమిలోనికి ఎవరైనా వస్తే మా కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటామని రెవెన్యూ సిబ్బందిని బెదిరింపులకు దిగడం ఆశ్చర్యానికి లోను చేస్తుంది. అన్ని పత్రాలు ఉన్నప్పటికీ ఆ భూమిని బత్తల పద్మావతికి వ్వాలని తహశిల్దారు కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు రెండుసార్లు స్పందనలో అర్జీలు పెట్టుకున్నా దానిని వెలుగులోనికి రానివ్వకుండా రెవెన్యూ అధికారులు ఉండడం ఏస్థాయిలో సమస్య ఉందో అర్థమవుతుంది. ఒకవ్యక్తి కబ్జా చేసిన స్థలాన్ని అడ్డుకోలేక రెవెన్యూ సిబ్బంది చతికలపడ్డారంటే ఆ వ్యక్తి వారిని ఎంతవరకు శాసిస్తున్నారు అని ప్రజలు అనుకుంటున్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి బత్తల పద్మావతి దంపతులు తీసుకెళితే దానిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఎదుట తహశిల్దారు చెప్పినా మరుసటిరోజే ఆక్రమణదారుడు ట్రాక్టర్లతో భూమిని దుని న్నస్తుండడం రెవెన్యూ ఇబ్బంది లోపమా లేక ఆక్రమణదారుని ఆధిపత్యం తెలియని పరిస్థితి ఏర్పడింది. బత్తల పద్మావతి అనే మహిళతో ఉన్నటువంటి పాస్‌బుక్, 1బి తమదేనని ఇచ్చినటువంటి పత్రం ఇచ్చి సమర్పించుకున్నప్పటికీ మండల తహశిల్దారు వీటిని చూసి కూడా ఎటువంటి ఆధారాలు లేని అక్రమదారునికే మద్ధతుగా నిలుస్తూ ఉండడం ఇది ఏపాటి చర్య అర్థంకాని భూమి అనుభవం కలిగినవారు వాపోతున్నారు. ఇప్పటికైనా దీనిపై రెవెన్యూ అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరిస్తారో అక్రమదారునికి మద్ధతుగా నిలిచి తనకే ఈ భూమిని చెబుతారో అన్న సంకేతాలు వినపడుతున్నాయి.

# ఉప్పులూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ



జమ్మలమడుగు, జులై 13, ప్రభాతవార్త:

పెద్దముడియం మండలం ఉప్పులూరు గ్రామంలో గురువారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాల్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన మైసురమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. ఈ ప్రభుత్వంలో విద్యుత్తు ఛార్జీలు, బస్సు ఛార్జీలు, ఇంటి పన్నులు భారీగా పెంచారన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైకాపా నాయకులు ఎన్నికల హామీలను తుంగలో తొక్కారన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి యువగళం ద్వారా నిరుద్యోగ బృతిని రూ.3వేలు ఇస్తామన్నారు. మహిళలకు బస్సులలో ఉచితం ప్రయాణం కల్పిస్తారన్నారు. కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. పేదలను సంపన్నులను చేయడమే తెదేపా లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామనాగిరెడ్డి, ఉప్పులూరు గ్రామ నాయకులు శివరాం రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రసాద్, గోపాల్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, వద్దిరాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్ల పరిశీలన

సంతృప్తి వ్యక్తం చేసిన ఇంజనీర్‌లు



రైల్వేకోడూరు రూరల్, జులై 13 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం, సింగిరివారిపల్లె, కోడూరు, బొజ్జావారిపల్లె, రెడ్డివారిపల్లె తదితర గ్రా మాల్లో వేసిన 7 కోట్ల రూపాయల సిమెంట్ రోడ్లను ఉమ్మడి పంచాయతిరాజ్ ఎస్ఇ శ్రీనివాసులరెడ్డి గురువారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేసిన సిమెంట్ రోడ్లను ఆయన పరిశీలించి నాణ్యత లోపాలను పరిశీలించి వేసిన రోడ్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ కాంట్రాక్టర్‌లను అభినందించారు. ముఖ్యంగా ప్రతిష్టాత్మకంగా రోడ్ల నిర్మాణాలను ఈ విధంగా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ముజీబ్, రైల్వేకోడూరు ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవి, అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో ఇంటింటికీ లబ్ది

ఎంపిటిసి ఖధీర్‌భాషా

గుర్రంకొండ, జులై 13, ప్రభాతవార్త



గుర్రంకొండ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష క్రింద సర్టిఫికెట్‌లతో ఇంటింటికీ లబ్ది చేకూరుతుందని గుర్రంకొండ ఎంపిటిసి ఖధీర్‌భాషా అన్నరు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించే సేవలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఖధీర్‌భాషా, ఎంపిడిఒ వెంకటేశ్వర్‌లు, తాశిల్దార్ ఖాజాబిలు మాట్లాడుతూ ఈ పథకం క్రింద లబ్దిదారులు ఎన్నడూ లేని విధంగా ఇన్‌కమ్, కాస్ట్ సర్టిఫికెట్‌లు, ఇంకా ఏదైనా సమస్యలు వుంటే వాలంటీర్ల ద్వారా లబ్దిదారులు తలుపుతట్టి వారికి పథకాలు చేరుస్తున్నట్లు వీరు తెలిపారు. గతంలో ఒక సర్టిపికెట్ కావాలంటే ఎన్నోరోజులు కార్యాలయాల చు ట్టూ తిరుగుతుండేవారని అయితే ప్రస్తుతం ఇంటివద్దకే సర్టిఫికెట్‌లు చేరుస్తున్నట్లు తెలిపారు. సమావేశం జరుగుతున్నప్పుడు వైసిపిలో వర్గ విభేదాలు బయటపడ్డా యి. నాయకులు వాధోపవాదాల మధ్యఅదికారులు విసుగుచెందారు. ప్రోటోకాల్ లేనివారు వచ్చి అధికారులను బెదిరిస్తున్నారని అధికారులు గుసగుసలాడుతూ చర్చించుకొంటున్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్, నూర్, కార్యదర్శులు విశ్వనాథ, మణికుమార్, వార్డు మెంబర్ అన్వర్, నాయిని శివశంకర్ పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి ఘన స్వాగతం



స్వాగతం పలుకుతున్న ఎంపి మిథున్‌రెడ్డి

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :

రోడ్లు రవాణా, జాతీయ రహదారులు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి మదనపల్లెకు విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. గురువారం బిటి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, చిత్తూరు ఎంపి రెడ్డప్ప, ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాద్‌రాజు, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్. ఎమ్మెల్యే నవాజ్‌బాషా, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్‌ఖాన్, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, ఆర్డీఒ ఎంఎస్.మురళిలు ఘన స్వాగతం పలికారు.

ఘనంగా మంత్రికి వీడ్కోలు :

కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి బిటి కళాశాల హెలిప్యాడ్‌లో జిల్లాలోని ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎంపి మిథున్‌రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, బిజెపి పార్లమెంటు అధ్యక్షులు ఏవి.సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు పార్థసారధి, మంగరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రిని స్వాగతిస్తున్న జిల్లా కలెక్టర్

# ఏ.వి.రమణయ్య సేవలు మరువలేనివి

చిన్నకేశంపల్లె ప్రధానోపాధ్యాయులు ఉమాకాంత్



బద్వేలు అర్బన్, జూలై 13 ప్రభాతవార్త :

చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ ఇటీవల జరిగిన బదిలీలలో పోరుమామిళ్ళ మండలం టేకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్ళిన అయ్యపు వెంకట రమణయ్య సేవలు మరువలేనివని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులు యం.ఉమాకాంత్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన బదిలీలలో చిన్నకేశంపల్లె నుండి టేకూరుపేటకు బదిలీ కాబడిన ప్రధానోపాధ్యాయులు ఏ.వి. రమణయ్యకు వీడ్కోలు, చిన్నకేశంపల్లెకు బదిలీపై వచ్చిన హెచ్‌యం ఉమాకంత్‌కు ఆహ్వాన సమావేశం గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు ప్రధానోపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం హెచ్ఎం ఉమాకంత్ మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో ఏ.వి.రమణయ్య ప్రధానోపాధ్యాయులుగా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయన పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలే అందుకు నిదర్శనం అన్నారు. ఐదేళ్ల కాలంలో పాఠశాల అభివృద్ధికి పాటుపడడమే కాకుండా 10వ తరగతి పరీక్షలలో అద్భుత ఫలితాలు సాధించడంలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. వృత్తినే దైవంగా భావించే ఏ.వి.రమణయ్య తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. అనంతరం స్టాఫ్ సెక్రటరి మాదన విజయకుమార్ మాట్లాడుతూ పదవీ విరమణకు 2 సంవత్సరాలు మాత్రమే కాల వ్యవధి ఉన్న సమయంలో ప్రభుత్వం చేపట్టిన రేషనలైజేషన్ వలన ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య తప్పక బదిలీ కావడం బాధాకరం అన్నారు. సౌమ్యుడిగా, మృధు స్వభావిగా పేరున్న ఏ.వి.రమణయ్య చిన్నకేశంపల్లె పాఠశాలలో ఐదేళ్ల ప్రధానోపాధ్యాయుడిగా అంకితభావంతో విధులు నిర్వహించారని, వారి సేవలు మరువలేనివని వారు కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ గోపమ్మ, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, పెంచలయ్య, వెంకట సుబ్బయ్య, టి.వి.సుబ్బారావు, సుబ్బరాయుడు, వరలక్ష్మీ, గౌస్ బాష, రామమోహన్ పాల్గొన్నారు.

# వ్యాపార వేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం కృషి



సుండుపల్లి, జూలై 13ప్రభాతవార్త:

మండలంలో ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధికరణ పథకం దరఖాస్తు స్వీకరణ అవగాహన వేదిక మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి వనిత బాయి, డిఆర్‌డిప కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డిలు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాల గురించి, వ్యవసాయ అధికారిత, మామిడికి అనుబంధ పరిశ్రమల గురించి అవగాహన కల్పించారు. ఒక రు వ్యాపార వేత్తలుగా ఎదగడానికి మన ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఉత్సాహవంతులైన వారు దరఖాస్తు చేసుకొనుటకు 9000404841ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో కమ్యూనిటి కోఆర్డినేటర్లు ఆర్‌బికెల సిబ్బంది, వివోఎలు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో మైనార్టీలకు పెద్దపీట



రాయచోటి, జూలై 13ప్రభాతవార్త:

రాష్ట్ర ంలో కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు పెద్దపీట వేస్తారని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపినట్లు రాయచోటి సమన్వయ కమిటీ సమన్వయకర్త ఎస్. అల్లా బకాష్ (సిఎల్‌పి) పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ త్వరలో జరగబోవు అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల్లో పది లోక్‌సభ స్థానాలకు అత్యధికంగా శాసనసభ స్థానాలకు మైనార్టీ అభ్యర్థులను ఎంపకి చేస్తామని ఆయన తెలిపారన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో అత్యధికంగా మైనార్టీలు ప్రాణ త్యాగాలు చేశారని కొనియాడారు. మైనార్టీ సమస్య లను సత్వరమే పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఖదీర్, ఆర్టీఐ ఛైర్మెన్ అమీర్ బాష, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజుద్దీన్,

# కనుల విందుగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం



చిట్వేలి, జులై 13 ప్రభాతవార్త

కృత్తిక నక్షత్రం పురస్కరించుకొని గురువారం చిట్వేలి గ్రామ స్థానిక అమ్మవారిశాల, శ్రీ సోమేశ్వర ఆలయం శివాలయంలో సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో కనులవిందుగా కళ్యాణాన్ని నిర్వహించారు. సాయంత్రం సుబ్రహ్మణ్య స్వామిని మేళతాళాల మధ్య గ్రామోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ద్వారా పేదలకు న్యాయం

లక్కిరెడ్డిపల్లె, జులై 13, ప్రభాతవార్త:



జగనన్న సురక్ష ద్వారా అందరికీ న్యాయం జరుగుతోందని మండల అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ఉచిత సేవలను అందిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా వాలంటీర్లు ప్రతి ఒక్కరి ఇంటి తలుపు తట్టి ఎవరికి ఏమి కావాలో అర్హులు ఎక్కడైనా ఉన్నారా అని చూసి అందరికీ న్యాయం జరిగేలా చేస్తున్నా మన్నారు. ఇవే కాకుండా సచివాలయాల ద్వారా మ్యారేజీ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు మార్పులు, చేర్పులు చేసు కోవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ్‌శంకర్ రాజు, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మాజీ మండల అధ్యక్షులు రెడ్డయ్య, రవిరాజు, లక్ష్మీ నారాయణ, వేమిరెడ్డి రాజారెడ్డి, సైమన్, జనా ర్ధన్‌రెడ్డి, అధికారులు పాలొన్నారు.

# సత్తాచాటిన ఎమ్మెల్యే నవాజ్‌బాషా

అమ్మఒడి కార్యక్రమం విజయవంతం

మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :



పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానంలో గురువారం జరిగిన అమ్మఒడి కార్యక్రమం విజయవంతం అయ్యింది. ముఖ్యమంత్రి సభ తరహాలో అమ్మఒడి కార్యక్రమం సభ నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే నవాజ్‌బాషా తన సత్తాను చాటుకొన్నారు. సభా ప్రాంగణం విద్యార్థులు, తల్లిదండ్రులతో కిక్కిరిపోవడంతో సభా ప్రాంగణంలోకి విచ్చేసిన జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీషా సైతం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. సిఎం సభ తరహాలో సభ నిర్వహించి విజయవంతం కావడం పట్ల ఎంపి మిథున్‌రెడ్డి, వివిధ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను అభినందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సభ విజయవంతం కావడం పట్ల ఎమ్మెల్యే తన సత్తా నిరూపించుకొన్నారు. సభా ప్రాంగణంలోకి అమ్మఒడి తల్లిదండ్రులతో పాటు ప్రజలు అధికసంఖ్యలో హాజరు కావడం పట్ల నియోజకవర్గంలో వైకాపా మరింత బలోపేతం చెందుతుందని పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బాహాటంగా చర్చించుకొంటున్నారు. ఏది ఏమైనా మదనపల్లెలో అమ్మఒడి సభా కార్యక్రమం ఓ పండగలా నిర్వహించడంతో ఎంపి ఎమ్మెల్యేను అభినందించారు.

# మామిడిలో కోత అనంతరం మెళుకువలు

విలేజ్-2 వైస్‌ఛాన్సలర్

రైల్వేకోడూరు రూరల్, జులై 13 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని కెఆర్ కండ్రికలో డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల అనంతరాజుపేట ఆచార్యులు, శాస్త్రవేత్తలతో మామిడిలో కోత అనంతరం తీసుకోవాల్సిన మెళుకువలపై ముఖాముఖి కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ రూథ్ అసోసియేట్ డీన్ ఇన్‌ఛార్జి, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు డాక్టర్ శివరామకృష్ణ మాట్లాడుతూ మామిడికోత అనంతరం ట్రూనింగ్, ట్రైనింగ్(కత్తిరింపులు) జులై నెలాఖరులోగా చేయాలని తెలిపారు. ఫ్రూట్ కవర్స్ యొక్క ఉపయోగాలను సంబంధిత రైతులకు వివరించారు. ఎరువుల యాజమాన్యం, నీటిపారుదల గురించి వివరించారు. డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ మామిడి ఆకుల ప్రాధాన్యత గురించి అమేచ్యుర్ పౌడర్ గురించి వివరించారు. ముఖ్యంగా మామిడి కోతల అనంతరం ఒక నెల వరకు చెట్టుకు విశ్రాంతి ఇవ్వాలని తెలిపారు. అలాగే మామిడి పండ్లను కోసిన తర్వాత గోరువెచ్చని నీటితో పండ్లను కడగడం వల్ల కాయ మచ్చ తెగులును నివారించవచ్చునని అన్నారు. డాక్టర్ సిహెచ్ రూథ్ మాట్లాడుతూ బ్లేపాక్స్ ద్రావణాన్ని స్ప్రే చేయాలని వివరించారు. అలాగే బోర్డ్ పేస్ట్ తయారీ గురించి కూడా వివరించారు. మామిడిని ఆశించే తేనెమంచు పురుగు, నివారణ గురించి, అలాగే లింగాకర్షణ బుట్టలను, వాటి వివరాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామయ్య, శివప్రసాద్, శివరామకృష్ణ, డాక్టర్ అవని, రాజేష్, ఉద్యాన అధికారి భాస్కర్, రైల్వేకోడూరు వ్యవసాయాధికారి సుధాకర్, విద్యార్థులు నాగరాజు, సంధ్య, అమృత్, సుష్మిత, పావని, నవీన్ పాల్గొన్నారు.

# అన్నమాచార్యలో రేడియ బ్రాడ్‌కాస్టింగ్‌పై విద్యార్థులకు అవగాహన



రాజంపేట అర్బన్, జులై 13 ప్రభాతవార్త

స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కమ్యూనిటి రేడియో స్టేషన్ ఆధ్వర్యంలో బ్రాడ్‌కాసి ్టంగ్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ద్వితీయ సంవత్సరం ఇసిఇ విద్యా ర్థులకు, అధ్యాపకులకు రేడియో బ్రాడ్‌కాస్టింగ్‌పై శిక్షణ ఇచ్చారు. వీరికి ఎఐటిఎస్ రేడియో 89.6 స్టేషన్ స్థాపించడం, దాని ఉద్ధేశాలను ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ వివరించారు. రేడియో స్టేషన్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్, యాంటిన్న పనితీరు, బ్రాడ్‌కాస్టింగ్‌లో దాని పాత్రలు వివరించారు. అలాగే మిక్సర్, ట్రాన్స్ మీటర్ యొక్క పనితీరు, వాటిని బ్రాడ్‌కాస్టింగ్‌లో రికార్డిం గ్ కోసం ఎలా ఉప యోగిస్తారో విద్యార్థులకు వివరించారు. కళాశాలలోని స్టూడి యో, రికార్డింగ్‌రూ ము, ట్రాన్స్‌మీటర్ రూం,

# ట్రిపుల్‌ఐటీ సీట్లు సాధించిన వేంపల్లె పాఠశాలల విద్యార్థులు

వేంపల్లె, జూలై 13, ప్రభాతవార్త ః



వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులు ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించి ప్రతిభ చూపారు. వేంపల్లె జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నుండి సి.చందన, ఎ.భాను, ఎస్.సాహితి, డి.రూప, వై.మౌనిక బి.హర్షిత, వి.సాయి సుప్రియ, హారిక, ఝాన్సీ, భవ్య 10మంది విద్యార్థినులు ట్రిపుల్‌ఐటీల్లో సీట్లు సాధించడం గర్వకారణం అని ప్రధానోపాధ్యాయురాలు నారాయణమ్మ హర్షం వ్యక్తం చేశారు.

**తలిశెట్టి సుబ్రహ్మణ్యం బాలుర విద్యార్థుల ఎంపిక ః**

ఇడుపులపాయ ఆర్‌కెవ్యాలీ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలకు తొలి జాబితాలో వేంపల్లె తలిశెట్టి సుబ్రహ్మణ్యం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ తెలిపారు. శివగణేష్, సుబ్రహ్మణ్యం, వెంకటసాయి, చైతన్యకుమార్, శశికుమార్, ఖాసిం, అబీబ్‌లు ఇడుపులపాయ ఆర్‌కె వ్యాలీ ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యారన్నారు. ఎన్‌సీసీ జాబితాలో మరిన్ని సీట్లు వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు స్వీట్లు తినిపించారు.

**ట్రిపుల్‌ఐటీలకు ఎంపికైన వేంపల్లె 'ఉషాకిరణాలు'**



ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్.కె.వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలకు వేంపల్లెలోని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని శ్రీలక్ష్మి ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి, బి.విశ్వతే, కె.యశస్విని, ఎ.పల్లవిలు ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వీరి ఎంపిక పట్ల కరస్పాండెంట్ రమణారెడ్డితో పాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించి అత్యుత్తమ స్థానాన్ని అధిరోహించాలన్నారు.

**ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించిన తేజ హైస్కూల్ విద్యార్థిని**



వేంపల్లె తేజ హైస్కూల్‌లో చదివిన బి.గౌతమి అనే విద్యార్థిని శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలో సీటు దక్కించుకుందని కరస్పాండెంట్ బి.మహదేవరెడ్డి, హెచ్ఎం నాగేశ్వరమ్మలు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థినిని వారు అభినందించారు.